RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాని న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

గురువారం 19 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 173 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



కృష్ణా జలాలపై

బీఆర్ఎస్‌ది తప్పుడు ప్రచారం

- తెలంగాణ నీటి వాటాలో చుక్క నీటిని కూడా వదులుకోం
- బీఆర్ఎస్ హయాంలో ఏపీకి అధికంగా కృష్ణా జలాల వినియోగం
- కాంగ్రెస్ వచ్చాక తెలంగాణకే ఎక్కువ నీటి వినియోగం

హైదరాబాద్

తెలంగాణ నదీ జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను ఏమాత్రం వదులుకునే ప్రసక్తే లేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా జలాల వినియోగంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కంటే ఎక్కువగా కృష్ణా జలాలను వినియోగించుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని, ఏపీ కంటే తెలంగాణే అధికంగా - మిగతా3లో

అర్హా కుటుంబాలన్నింటికీ బీమా భద్రత

- ఇందిరమ్మ బీమాకు ప్రత్యేక నమోదు కేంద్రాలు
- ప్రతి అర్హ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా..
- ప్రత్యేక యాప్, ఆన్‌లైన్ ద్వారా నమోదు
- నెల రోజుల పాటు నమోదు ప్రక్రియ..
- గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక కేంద్రాలు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక యాప్‌తో పాటు ఆన్‌లైన్ నమోదు సౌకర్యాన్ని కూడా



అందుబాటులోకి తీసుకురానుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నవంబర్ 19న సిద్దిపేటలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో సీఎస్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పథకం - మిగతా3లో



సీజేఐపై అనుచిత వ్యాఖ్యలు..

న్యాయవాదికి సుప్రీంకోర్టు ధిక్కరణ నోటీసులు

- న్యాయవ్యవస్థపై ఆరోపణల నేపథ్యంలో చర్యలు
- వివరణ ఇవ్వాలని ఆదేశం.. 2027 జనవరి 20కు తదుపరి విచారణ



భారత్ వ్యతిరేక ప్రచారానికి

రాహుల్‌గాంధీ నాయకత్వం

- కొలంబియా యూనివర్సిటీలో దేశ ఆర్థిక వ్యవస్థపై వ్యాఖ్యలతో రాజకీయ దుమారం
- విదేశాలకు వెళ్లినప్పుడల్లా తప్పుడు వ్యాఖ్యలు

ఓటరు నమోదుకు మరో అవకాశం

- డిసెంబర్ 22కు తుది జాబితా
- ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను మరోసారి సవరించిన ఎన్నికల సంఘం
- డిసెంబర్ 15 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల పరిష్కారం



హైదరాబాద్

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. తెలంగాణ సహా ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను మరోసారి సవరించింది. గతంలో నవంబర్ 30గా నిర్ణయించిన తుది ఓటరు జాబితా ప్రచురణ తేదీని డిసెంబర్ 22కు మార్చింది. నోటీసుల జారీ, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి డిసెంబర్ 15 వరకు గడువు ఇచ్చింది. ఎన్నికల సంఘం నవంబర్ 17న జారీ చేసిన తాజా షెడ్యూల్ ప్రకారం.. తెలంగాణలో నోటీసుల ప్రక్రియ, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం డిసెంబర్ 15 వరకు కొనసాగనున్నాయి. తుది ఓటరు జాబితాను డిసెంబర్ 22న ప్రచురించనున్నారు. గతంలో ఈ ప్రక్రియ నవంబర్ 26తో ముగియాల్సి ఉండగా, తుది జాబితా నవంబర్ 30న విడుదల చేయాలని నిర్ణయించారు. తాజా నిర్ణయంతో మరోసారి గడువు మారింది. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని - మిగతా3లో

ఆయుష్మాన్ భారత్‌లో భారీ మార్పులు!

- 23 నుంచి 112కు పెరగనున్న ప్యాకేజీలు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో మరిన్ని చికిత్సలు
- 89 కొత్త వైద్య సేవలకు ప్రతిపాదన
- చిన్నచిన్న వ్యాధులకు స్థానికంగానే వైద్యం
- హిస్టరెక్టమీ నుంచి గ్లకోమా వరకు చికిత్సలు
- ఆస్పత్రుల అభివృద్ధికి అదనపు నిధులు





మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది లతీఫ్ భట్ హతం

- మసీదులో దాక్కున్నా వదలని భద్రతా బలగాలు..
- లొంగిపోవాలని కోరినా నిరాకరణ
- రూ.15 లక్షల రివార్డు ప్రకటించిన ఉగ్రవాది కథకు తెర..
- ఆపరేషన్‌ను అభినందించిన అమిత్ షా

ఏపీలో లేని క్రాప్ హాలిడే తెలంగాణకు ఎందుకు?

- 90 టీఎంసీల నీటి తరలింపుపై అభ్యంతరం
- 510 అడుగుల దిగువ నుంచి నీటి సేకరణపై ప్రశ్నలు
- రేవంత్, ఉత్తమ్ సమాధానం చెప్పాలి
- పాలమూరు ప్రాజెక్టులపై కాంగ్రెస్ నిర్లక్ష్యం
- కృష్ణా జలాల కోసం బీఆర్ఎస్ న్యాయపోరాటం
- నీటి హక్కుల కోసం ప్రజా ఉద్యమానికి సిద్ధం



హైదరాబాద్

తెలంగాణ నీటి హక్కులు, పాలమూరు జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థితులు, నాగార్జునసాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా జలాల తరలింపు అంశాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల - మిగతా3లో

మోదీ పాలనలో సామాన్యుడి కంచం చిన్నదైంది!



- ధరల పెరుగుదలపై కేంద్రంపై ఖర్గే ఫైర్
- కనీస అవసరాలకూ కష్టమే
- నిత్యావసరాల ధరలకు రెక్కలు
- దేశ పురోగతికి కొలమానం ప్రసంగాలు కాదు
- ధరల నియంత్రణపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- భారీగా పెరిగిన టోకు ద్రవ్యోల్బణం
- ఇంధనం, ఆహార ధరల ప్రభావం

భారత్-జపాన్ బంధానికి ఇదే సరైన సమయం!

- ప్రపంచ పరిణామాలతో మారుతున్న అంతర్జాతీయ వ్యవస్థ
- కొవిడ్, యుద్ధాలతో సరఫరా వ్యవస్థలకు సవాళ్లు
- తక్కువ ఖర్చు కంటే విశ్వసనీయతకే పెద్దపీట
- జపాన్ పెట్టుబడులకు భారత్ ఆకర్షణీయ గమ్యం
- సెమీకండక్టర్లు, కీలక ఖనిజాల్లో భాగస్వామ్యం



మహాన్ న్యూస్

సన్మానం పేరుతో హైదరాబాద్కు తీసుకెళ్లి కేటీఆర్ సమక్షంలో కండవలు కప్పారని సర్పంచుల వెల్లడి



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :18-11-2026
నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్.
మేము బిజెపిలోని ఉన్నాం సన్మానం పేరట మమ్మల్ని కేటీఆర్ దగ్గరికి తీసుకెళ్లారు కండువాలు కప్పుతారని అనుకోలేదు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ వెంటే ఉంటా ముధోల్ నియోజకవర్గం ముధోల్ మండల్ కె టి ఆర్ మెప్పు కోసమే మా సర్పంచ్ లను తప్పుదోవ పట్టించారులి అనుకోకుండా వెళ్ళాం ఇలా జరుగతది అనుకోలేదు మేము బీజేపీ లోనే ఉన్నాం పల్సి, మాలెగాం సర్పంచ్ లుఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సమక్షంలో బిజెపి కండువాకప్పుకున్న సర్పంచ్ లు కేటీఆర్ మెప్పు కొందరు బీఆర్ఎస్ నాయకులు మమ్మల్ని తప్పుదోవ పట్టించారని మాలేగాం సర్పంచ్ ఆనంద్, పల్సి సర్పంచ్ సత్యవ్వ రాములు అన్నారు. బుధవారం బైంసాలోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ సమక్షంలో తాము బిజెపిలో ఉన్నామని తెలియజేస్తూ బిజెపి కండువా కప్పుకొని వారు మాట్లాడారు. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, బిజెపి నాయకుల కృషివల్లే తాము సర్పంచ్ లు గెలిచామన్నారు. నిన్న జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిన సంఘటన మాత్రమేనని చెప్పారు. తన భర్త రాములును మాయ మాటలు చెప్పి తీసుకెళ్లారని పల్సి సర్పంచ్ సత్యవ్వ తెలియజేశారు. పల్సి గ్రామ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు ఇచ్చారని, ఎల్లవేళలా ఆయన వెంటే ఉంటామన్నారు. ఇలాంటి డ్రామాలు చేయడం సరికాదన్నారు. బీజేవైఎం రాష్ట్ర మీడియా కో కన్వీనర్ కొండ సాయి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ బి ఆర్ఎస్ నాయకులు చిన్నపిల్లల చేష్టల్లా రాజకీయాలు చేస్తున్నారన్నారు. సర్పంచ్ లకు మాయ మాటలు చెప్పి ఇలా తీసుకెళ్లడం మంచి పద్ధతి కాదని, ఇకనైనా ఇలాంటి రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజాక్షేత్రంలో గెలిచి అధిష్టానం వద్ద మెప్పు పొందాలే గాని ఇలాంటి చిల్లర చేష్టలు చేయవద్దని, మరోసారి ఇలాంటి రాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

సీఎం సభకు ప్రజలు భారీగా తరలిరావాలి

: నీలం మధు ముదిరాజ్..

సభా స్థలాన్ని పరిశీలించిన నీలం....



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి
నవంబర్: 18 సిద్దిపేటలో రేపు నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన సిద్దిపేటలోని సీఎం సభా స్థలాన్ని అక్కడే ఉన్న మంత్రివర్యులు దామోదర రాజా నరసింహ, స్థానిక ఇంచార్జ్ పూజల హరికృష్ణ గార్లతో కలిసి పరిశీలించారు. భారీ సంఖ్యలో ప్రజలు సభకు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు అధికారులు చేపడుతున్న సరే కాంగ్రెస్ శ్రేణులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నాయకులకు సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని శ్రేణులకు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సీఎం ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని అధికారులను, పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సభ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టం--2012, ఎం.టి.పి చట్టం మరియు బాలల రక్షణ చట్టాలపై వైద్యులకు అవగాహన కార్యక్రమం

మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్
సంగారెడ్డి జిల్లా మహిళా ప్రాంగణంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం, మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు చెందిన రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు మరియు శిశు వైద్యులకు పోక్సో చట్టం--2012, మీ చట్టం మరియు బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు ముఖ్య అతిథిగా పాల్గొని, పోక్సో చట్టం--2012లోని ముఖ్యమైన నిబంధనలు, బాలలపై లైంగిక నేరాల నివారణ, బాధిత బాలల హక్కులు, వైద్యుల చట్టపరమైన బాధ్యతలు మరియు అనుసరించాల్సిన విధివిధానాల గురించి వైద్యులకు సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన ప్రతి ఒక్కరినీ పోక్సో చట్టం ప్రకారం బాలలుగా పరిగణిస్తారని, బాలబాలికలందరికీ ఈ చట్టం సమానంగా వర్తిస్తుందని తెలిపారు. బాలలపై జరిగే లైంగిక దాడులు, లైంగిక వేధింపులు, లైంగికంగా వేధించే ప్రవర్తన మరియు అశ్లీల ప్రయోజనాల కోసం బాలలను వినియోగించడం వంటి నేరాల నుంచి రక్షణ కల్పించడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని వివరించారు. అలాగే, పోక్సో చట్టంలోని సెక్షన్ 3, 5, 7 మరియు 9 ప్రకారం వివిధ రకాల లైంగిక నేరాలు, వాటికి సంబంధించిన శిక్షలు, తీవ్రమైన నేరాలకు సంబంధించి విధించబడే కఠిన శిక్షల గురించి వివరించారు. వైద్యులు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు: 1. తప్పనిసరి సమాచారం అందించడం: పోక్సో చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం బాలలపై లైంగిక నేరం జరిగినట్లు తెలిసినప్పుడు లేదా అలాంటి నేరం జరిగే అవకాశం ఉన్నట్లు అనుమానం కలిగినప్పుడు స్థానిక పోలీసులకు లేదా స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్కు సమాచారం అందించాలి. 2. సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం: సెక్షన్ 21 ప్రకారం నేరానికి సంబంధించిన సమాచారాన్ని అందించడంలో లేదా నమోదు చేయడంలో విఫలమైతే చట్టపరమైన శిక్షలు ఉంటాయని వివరించారు. 3. వైద్య పరీక్షలు: సెక్షన్ 27 ప్రకారం బాధిత బాలలకు ఖీ×= నమోదు కాకముందు కూడా వైద్య పరీక్షలు నిర్వహించవచ్చని, బాలిక బాధితురాలైతే మహిళా వైద్యురాలిచే వైద్య పరీక్ష నిర్వహించాలని తెలిపారు. 4. బాధిత బాలల గోప్యత: బాధిత బాలల పేరు, చిరునామా, ఫోటో లేదా వారి గుర్తింపును వెల్లడించే ఇతర వివరాలను బహిర్గతం చేయకూడదని, వారి వ్యక్తిగత గోప్యతను కాపాడాలని సూచించారు. 5. బాలల అనుకూల విధానాలు: బాధిత బాలలను భయపెట్టకుండా, ఒత్తిడికి గురిచేయకుండా, వారి గౌరవం మరియు ఆత్మగౌరవానికి భంగం కలగకుండా సానుకూల వాతావరణంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. 6. తక్షణ వైద్య సహాయం: బాధిత బాలలకు అత్యవసర వైద్య చికిత్సను ఎలాంటి ఆలస్యం లేకుండా అందించాలని, పోలీసు ఫిర్యాదు లేదా ఖీ×= కోసం వైద్య చికిత్సను నిలిపివేయకూడదని వివరించారు. 7. వైద్య ఆధారాల పరిరక్షణ: వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య మరియు ఫోరెన్సిక్ ఆధారాలను చట్టబద్ధమైన విధానాల ప్రకారం సేకరించి, భద్రపరచాలని సూచించారు. 8. మానసిక ఆరోగ్య పరిరక్షణ: బాధిత బాలలకు అవసరమైన మానసిక వైద్య సహాయం, కౌన్సెలింగ్ మరియు ఇతర పునరావాస సేవలు అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. 9. ప్రత్యేక న్యాయస్థానాలు: పోక్సో కేసుల విచారణ కోసం ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయడం, బాలల వాంగ్మూలాలను బాలల అనుకూల వాతావరణంలో నమోదు చేయడం మరియు విచారణను ఇన్-కెమెరా పద్ధతిలో నిర్వహించడం వంటి చట్టంలోని రక్షణాత్మక నిబంధనలను వివరించారు. 10. వైద్యుల బాధ్యత: బాలలపై జరిగే నేరాలను గుర్తించడంలో వైద్యులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి ఆసుపత్రిలో బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై వైద్యులు మరియు సిబ్బందికి అవగాహన ఉండాలని సూచించారు. అదేవిధంగా, మీ చట్టంలోని నిబంధనలు, బాలల వైద్య సంరక్షణ, బాధిత



బాలికల ఆరోగ్య పరిరక్షణ, చట్టబద్ధమైన వైద్య విధానాలు మరియు సంబంధిత శాఖల సమన్వయం గురించి వివరించారు. బాలలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టడం, బాధితులకు సత్వర న్యాయం అందించడం మరియు బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ విషయంలో వైద్యులు, పోలీసు శాఖ, న్యాయ సేవాధికార సంస్థ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ శ్రీ రాజా రెడ్డి గారు, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి లలిత కుమారి గారు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీమతి లలిత గారు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు చెందిన గైనకాలజిస్టులు, పీడియాట్రిషియన్లు, రేడియాలజిస్టులు, సంబంధిత శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఐసా తెలంగాణ ప్రథమ రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ

ఐసా తెలంగాణ ప్రథమ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

ఐసా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు టి రాజేష్, కె సతీష్ లి



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ ఐసా తెలంగాణ రాష్ట్ర మహాసభల కరపత్రాలు సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య సార్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఐసా సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి రాజేష్, కె సతీష్ లు మాట్లాడుతూ.... ఐసా తెలంగాణ ప్రథమ రాష్ట్ర మహాసభలు వరంగల్ జిల్లాలో నీ కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అఖిల భారత విద్యార్థి సంఘం (ఐసా) దేశంలోనే విద్యార్థుల కోసం సమస్యలు అధ్యయనం చేసి ఆ సమస్యలు పరిష్కరించడంలో ఐసా విద్యార్థి సంఘం ముందుందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న పరిస్థితి ఉందన్నారు.విద్యార్థుల హక్కులకై ఐసా విద్యార్థి సంఘం ప్రభుత్వంతో కోట్లాడుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం దొడ్డి దారిలో తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు.ఇదంతా విద్యను ప్రవేటు,కార్పొరేట్ వాళ్ళకు కట్టబెట్టేందుకు చేస్తున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా విద్యను కాషాయకరణ లో భాగంగానే నూతన విద్యావిధానం 2020 తీసుకొస్తున్నారన్నారు. ఈ ఐసా తెలంగాణ ప్రథమ రాష్ట్ర మహాసభలకు విద్యార్థి, విద్యార్థినులు, మేధావులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా ఉపాధ్యక్షులు వాణి, జిల్లా సహాయ కార్యదర్శి కె వి ఎల్ ఎన్ రెడ్డి,నిఖిల్ జిల్లా కమిటి సభ్యులు మణిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేసిన వీణ= ఫౌండేషన్.



నవంబర్ 18. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. పటాన్చెరు మాజీ సర్పంచ్, వీణ= ఫౌండేషన్ చైర్మన్ శ్రీ మాదిరి దేవేందర్ రాజు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన సేవా స్ఫూర్తితో వీణ= ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇటీవల సంస్థకు చెందిన విద్యార్థులు మాద్రి పృథ్వీరాజ్ గారి కార్యాలయాన్ని సందర్శించి, ఆయనను కలిసి తమ అవసరాలను వివరించారు. విద్యార్థుల విజ్ఞప్తికి స్పందించిన పృథ్వీరాజ్ గారు, ఈ విషయాన్ని వీణ= ఫౌండేషన్ అధ్యక్షులు మధు దృష్టికి తీసుకెళ్లి, విద్యార్థులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. పృథ్వీరాజ్ గారి చొరవతో, వీణ= ఫౌండేషన్ అధ్యక్షులు మధు ఫౌండేషన్ సభ్యులతో కలిసి మల్కాజిగిరి నియోజకవర్గం, ఆనంద్బాగ్ పరిధిలోని విమలాదేవి నగర్లో ఉన్న ఎజ్గూ=× ఖీశీబఅఘీఅశీఅ టశీతీ ణఅఖిఎశ్రీవఎ సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విద్యనభ్యసిస్తున్న డిగ్రీ, వీడియో కోర్సులకు చెందిన 40 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. సంస్థ దివ్యాంగులు, దృష్టిలోపం కలిగిన విద్యార్థులు, అనాథలు మరియు ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తోంది. మాదిరి దేవేందర్ రాజు గారి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ, విద్యార్థుల అవసరాలకు స్పందించి వారి విద్యాభ్యాసానికి తోడ్పాటు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

గురువారం రోజున స్వర్గస్తులు పద్మశాలి ముద్దుబిడ్డ బడుగు దానయ్య గారి దశదిన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరుతూ మీ కర్నాటి

స్వర్గస్తులు మొట్టమొదటి పోచంపల్లి మండల పరిషత్తు ప్రజాప్రతినిధిగా తెలుగుదేశం పార్టీ నుండి గెలుపొందిన మా పద్మశాలి ముద్దుబిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ అందరికి చేయూతనిచ్చి మనందరికీ కానరాని లోకానికి వెళ్లిన బడుగు దానయ్య గారి ఆత్మ శాంతించాలని బడుగు దానయ్య గారి దశదిన కార్యక్రమంలో మీరంతా మేమంతా మనమంతా మన పద్మశాలి జాతి అంతా మన పద్మశాలి నేతంత బడుగు దానయ్య అభిమానులు బడుగు దానయ్య కుటుంబ సభ్యులు బడుగు దానయ్య అభిమానులు బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అందరూ పాల్గొని వారి ఆత్మకు శాంతించాలని ఆ యొక్క దశదిన కర్మ కార్యక్రమంలో మనందరం కూడా బడుగు దానయ్య గారికి పూలమాలలు వేసి పూలతో వెదజల్లుతూ ఘన నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం ప్రకటించి బడుగు దానయ్య గారి దశదినకర్మలో అందరూ పాల్గొని భోజన తాంబూలాలు స్వీకరించి ఆ యొక్క పూజా కార్యక్రమంలో పాల్గొని వారి కొడుకులకు వారి బిడ్డలకు వారి మన వాళ్లకు మనవరాళ్లకు అందరికీ ధైర్యాన్నిచ్చి వారందరికీ మనందరం ముందు వరుసలో ఉండి బడుగు దానయ్య గారి కుమారుడు రాజకీయరంగంలో ప్రవేశించి వారి తండ్రిగారి అడుగుజాడల్లో నడవాలని మరియు పోచంపల్లి మండల నా పద్మశాలి సమాజం నా నేత సమాజం నా చేనేత సమాజం అందరూ కూడా చేయూతనిచ్చి బడుగు దానయ్య కుటుంబంలో ఒక్కరిని రాజకీయ రంగంలో ప్రవేశింపజేసి మన పద్మశాలీయుల సత్తా చాటాలని తండ్రికి తగ్గ తనయునిగా తీర్చిదిద్దాలని పోచంపల్లి మండల ప్రజానీకానికి మరియు ముఖ్యంగా నా జాతికి నా నేతకు నా చేనేతకు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు నా యొక్క మనవి నాయొక్క ప్రార్థన మీరందరూ కుల మతాలకు అతీతంగా బడుగు దానయ్య కుటుంబం నుండి ఒక్కరిని రాజకీయ రంగంలోకి తీసుకురావాలని ఒక ప్రజా ప్రతినిధిగా మీరందరూ ఎన్నుకొని బడుగు దానయ్య ఆశలు నెరవేర్చాలని బడుగు దానయ్యకు మీరంతా మేమంతా మనమంతా వారికి బహుమతిగా వారి కుటుంబం నుండి ఒకరిని ప్రజా ప్రతినిధిగా ఎన్నుకొని దానయ్య గారి ఆఖరి కోరికను నెరవేర్చాలని కోరుకుంటూ మీ అందరి అభిమాన నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌర



అధ్యక్షుడు కర్నాటి మనోహర్ మహేశ్వరం సదా మీ సేవలో మీ కర్నాటి, ఓం శాంతి, ఓం శాంతి, ఓం శాంతి, స్వర్గ లోక ప్రాప్తిరస్తు

మహాన్ న్యూస్

సేవా కార్యక్రమంతో అర్థవంతంగా దేవేందర్ రాజన్న గారి జన్మదిన వేడుకలు..









నవంబర్ 18. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. దేవేందర్ రాజన్న గారి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఇంద్రేశం పరిధిలోని మదర్ మేరీ అనాథ వృద్ధుల సేవాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధులకు భోజనం వడ్డించి, వారితో కొంత సమయం గడుపుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, ఆప్యాయతను పంచుతూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ద్వారా సేవాభావాన్ని చాటుకోవడం ఎంతో సంతోషకరం. కార్యక్రమంలో వీణ= ఫౌండేషన్ అధ్యక్షుడు మధు మరియు సభ్యులు పాల్గొన్నారు.

కొంపల్లి లో చేయూత పింఛనుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.





మహాను న్యూస్ నవంబర్ 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. కొంపల్లి లోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చేయూత పింఛనుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ శ్రీ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి 6700 రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల చేయూత పింఛనులు మంజూరైనట్లు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వము అర్హులైన పేదలు వృద్ధులు దివ్యాంగులు వితంతువులకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ డిసిసి అధ్యక్షులు వజ్రష్ యాదవ్ కుత్బుల్లాపూర్ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

గుమ్మడిదలకు వంద పడకల ఆసుపత్రి.. హామీలకే పరిమితమా?



నవంబర్ 18. ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. – పెరుగుతున్న జనాభాకు తగిన వైద్య సదుపాయాలు ఎక్కడ?– అత్యవసర వైద్యం కోసం దూర ప్రయాణం.. పేదలపై ప్రైవేటు వైద్య భారం– ఆసుపత్రి ఏర్పాటుకు అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు– వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి– అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో స్థల పరిశీలన.. నిర్మాణానికి అనువైన స్థలం గుర్తింపు– రూ.56 కోట్లతో రెండేళ్ల క్రితమే ప్రతిపాదనలు.. అయినా కదలని ఫైలు– ప్రజారోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు? గుమ్మడిదలకు వంద పడకల ఆసుపత్రి కల ఎప్పటికి సాకారం?

జహీరాబాద్ కాంగ్రెస్ నాయకురాలు ఆస్మా మేడమ్‌తో మర్యాదపూర్వక భేటీ



నవంబర్ 18. ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. **9966132767.** జహీరాబాద్ కాంగ్రెస్ నాయకురాలు ఆస్మా మేడమ్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెతో పలు రాజకీయ, సామాజిక అంశాలపై చర్చించారు. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

జై పద్మశాలి జై చేనేత మార్కండేయ వంశీ కులం కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులం మనమే మనమే పద్మశాలీయులం పద్మశాలీల ఐక్యత వర్ధిల్లాలి మీ కర్నాటి

జై పద్మశాలి జై చేనేత జై నేత మార్కండేయ వంశీకులం కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులం మనమే మనమే పద్మశాలీయులం పద్మశాలీల ఐక్యత వర్ధిల్లాలి అని కోరుకుంటూ మీ అందరి అభిమానం నాయకుడు కర్నాటి మనోహర్ మహేశ్వరం అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మీ అందరికీ సుపరిచితుడు పద్మశాలీల కోసం పద్మశాలి సమాజం కోసం నేత సమాజం కోసం చేనేత సమాజం కోసం చేయూతనిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న మీ కర్నాటి మనోహర్ ప్రస్తుత కాలంలో బీసీలను పద్మశాలీలను నేత కార్మికులను చేనేత కార్మికులను గత 80 సంవత్సరముల నుండి అగ్రవర్ణాల దోపిడి నుండి మన బీసీలను కాపాడుకుంటూ రాజకీయ రంగంలో మన పద్మశాలీలను దరిదాపులకు రాకుండా మన హక్కులను మనకు దక్కకుండా అగ్రవర్ణ నాయకులు అణగదొక్కుతూ గత 70 మరియు 80 సంవత్సరముల నుండి మన బ్రతుకులు మగ్గము బ్రతుకులు దాటకుండానే మగ్గం గుంతలోనే మగ్గుతూ చితికిన జీవితాలు చితికి పోతున్న నేత కార్మికులు చేనేత కార్మికులు ఈ సమయంలో మనకు అండగా మన బీసీ బిడ్డ మన నేత బిడ్డ చేనేత బిడ్డ మాజీ ఐఏఎస్ పెద్దలు చిరంజీవి గారు గత రెండు సంవత్సరముల నుండి బీసీల కోసం బీసీల వాటాల కోసం బీసీల బాగోగుల కోసం పద్మశాలీల కోసం నేత కార్మికుల కోసం చేనేత కార్మికుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నా అన్న చిరంజీవి గారు వారితోపాటు నేను అనగా కర్నాటి మనోహర్ మహేశ్వరం మేమిద్దరం అహర్నిశలు కృషి చేస్తూ బీసీలకు ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ వాలిపోతున్న చిరంజీవి అన్న గారి వెంబడి నేను కూడా వెళ్లడం జరుగుతుంది చిరంజీవి గారు చాలా పెద్ద మేధావులు 100 మందికి ఒకేసారి జవాబు చెప్పే అంత మేధాశక్తి నా అన్న గారికి ఉన్నదని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అప్పటి తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా విధులు నిర్వహించిన ఎనుముల రేవంత్ రెడ్డి గారు వీరితోపాటు కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ గారు కామారెడ్డి బహిరంగ సభలో వారి మ్యానిఫెస్టోలో 42% బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం వలన మా బీసీలు గొర్రెల వలె రాహుల్ గాంధీ గారి మాటలు రేవంత్ రెడ్డి గారి మాటలు పూర్తిగా నమ్మి మా బీసీ సమాజం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజానీకం అందరం కూడా రాహుల్ గాంధీ గారి మాటలకు రేవంత్ రెడ్డి గారి మాటలకు మేమందరం కూడా ఏకీభవించి గుండు గుత్తగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించిన పాపానికి మా బీసీలను పట్టించుకోకపోవడం మా దురదృష్టకరం మరియు ప్రస్తుతం మా బీసీలను ఏకతాటిపైకి తెస్తూ ఐకమత్యం చేస్తూ నేనున్నానని భరోసానిస్తున్న మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు వారి భరోసాను మేము ఏకీభవిస్తూ అన్న గారి గొడుగు కిందకు బీసీలను అందరము కూడా మూకుమ్మడిగా చిరంజీవి గారికి మద్దతు పలుకుతా వారి యొక్క అడుగుజాడలలో నడుస్తున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాము మరియు చిరంజీవి గారు ఎక్కడ మీటింగ్ పెట్టిన ఎక్కడ ప్రెస్ మీట్ పెట్టిన నేను ఆ మీటింగ్ లో 100% పాల్గొనడం జరుగుతుంది మరియు ప్రస్తుత తరుణంలో బీసీల హవా నడుస్తుంది కాబట్టి ఇప్పుడు మన బీసీలకు మంచి అవకాశం ఉన్నది కాబట్టి మనందరం మనకు రాకుండా అడ్డుకుంటున్న అగ్రవర్ణ నాయకులను ఇంకా ఎన్ని రోజులు మనము నమ్ముతాము ఇప్పటికే 80 సంవత్సరముల నుండి వారి మాటలను నమ్మి మోసపోయిన బీసీలము ప్రస్తుతం గోసపడతా ఉన్నామని చెప్పడానికి బాధిస్తుంది ప్రస్తుత తరుణంలో



బీసీలమందరం ఏకతాటి పైకి రావడం ఎంతో అవసరం కులాలు మతాలను పక్కకు పెట్టి మనందరం ఒకటే అనే నినాదంతో ఎస్సీ ఎస్ టి బి సి మైనార్టీలము అందరము ఏకమై ఏరులై సెలయేరులై ఉప్పొంగుదామని కోరుకుంటున్న మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్స్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు అలుపెరుగని యోధుడు మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం

సీఎం సభకు దుబ్బాక యువత తరలిరావాలి-

నవంబర్ 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ

మహాన్ న్యూస్, దుబ్బాక, నవంబర్ 18: సిద్దిపేట జిల్లా కేంద్రంలో నవంబర్ 19 గురువారం నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభకు దుబ్బాక నియోజకవర్గంలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని యూత్ కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఉపాధ్యక్షుడు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సభకు నియోజకవర్గంలోని యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభలో పాల్గొనాలని కోరారు. యువత సమష్టిగా పాల్గొని సభకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీని ఇప్పటికీ కొనుగోలు మొదలుకానివైనా



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక శంకరంపేట ప్రతినిధి తెలంగాణ స్టేట్ పెద్ద శంకరంపేట మండల పరిధిలో వరి కొనుగోలు కేంద్రాలు 11 ఉండగా అందులో ఐకెపి సంబంధించి 8 సెంటర్లు సొసైటీ కి సంబంధించి మూడు సెంట్లు ఇదివరకే ఓపెనింగ్ చేసి 15 రోజులు కావొస్తుంది కానీ ఇప్పటికీ కొనుగోలు ప్రారంభం కాలేదు ఎందుకు సంబంధించి వివరాలు అడగగా మిల్లర్లతో ఒప్పందం కుదరలేదు కుదిరిన వెంటనే ప్రారంభిస్తామని అధికారులు వివరిస్తున్నారు రైతులు ఆందోళన రైతులు ఆరబెట్టిన ధాన్యం ఎక్కడ వాతావరణం చేంజ్ చెయ్ వర్షాలు వస్తే సరి అయిన వసతులు లేవు కావున తడిసిపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు రైతులు దళారీల చేతిలో మోసపోవడం తప్ప మాకు గత్యంతరం లేదని వాపోతున్నారు దీనిపై వెంటనే ప్రభుత్వం చర్య తీసుకుని కొనుగోలు కేంద్రాలను తొందరగా ప్రారంభించాలని మమ్ములను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి గారు వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని మండల రైతులు విన్నవించుకుంటున్నారు

పేద విద్యార్థుల చదువుకు ప్రజా ట్రస్ట్ భరోసా

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికతేదీ :18-11-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముధోల్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి చేయూతనిస్తూ ప్రజా ట్రస్ట్ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందించి వారిలో విద్యాసక్తిని పెంపొందించే ప్రయత్నం చేసింది. ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పాటిల్ ఆధ్వర్యంలో బుధవారం ముధోల్, బాసర మండలంలోని ఆరు గ్రామాల్లో ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు ముధోల్ మండలంలోని అష్ట, చించాల, మాచ్కల్, బొరేగామ్ తోపాటు మండల కేంద్రమైన బాసర, కౌటా, కిర్గుల్ గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు అవసరమైన సామగ్రిని సమకూర్చుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొనే గ్రామీణ విద్యార్థులకు ఈ సహాయం ఉపయోగపడనుంది. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత విద్యావకాశాలను అందిపుచ్చుకునేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పాటిల్ స్వయంగా కొన్ని పాఠశాలలకు హాజరుకాలేకపోయిన విద్యార్థులకు పుస్తకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. చించాల గ్రామంలో ఆయన తరఫున ట్రస్ట్ ప్రతినిధి, మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్ పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటునందిస్తూ ప్రజా ట్రస్ట్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమంపై



విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మచ్కల్ సర్పంచ్ ఆత్మస్వరూప్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

రోజున మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని మా పద్మశాలి పెద్దలు అందరికీ మార్గదర్శకులు మా అన్న కర్నాటి మనోహర్ గారిని కలిసిన కత్తుల సుదర్శన్



ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని కర్నాటి కళా కాంప్లెక్స్ లో మా అన్నగారు కర్నాటి మనోహర్ గారిని వారితో పాటు వారి ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ గారిని కలిసిన గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ నేత గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం కల్లేపల్లి రాజు నేత ప్రధాన కార్యదర్శి గ్రేటర్ హైదరాబాద్ అంకం రాజు నేత కార్యదర్శి గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం మేమందరము అన్నగారిని మనోహర్ అన్న గారి కర్నాటి కళా కాంప్లెక్స్ లో అన్నగారిని కలవడం జరిగింది విషయం ఏమనగా 50 వసంతములు పూర్తి చేసుకున్న గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం వారు పద్మశాలి అలై బలై కార్యక్రమాన్ని మొట్టమొదటిసారి నిర్వహిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం వారు మరి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరపాలని అన్నగారి వద్దకు వెళ్లడం జరిగింది అన్నగారు సానుకూలంగా స్పందిస్తూ నేను ఒక్కరోజు ముందు వస్తాను ఆ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తాము మన అందరం ఐకమత్యంతో పద్మశాలీల ఐక్యత ఐకమత్యం చాటాలని సంతోషమే సగం బలం కలిసి ఉంటే కలదు సుఖం అనే నినాదంతో మన గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి కుల పెద్దలు మరియు సికింద్రాబాద్ పద్మశాలి సంఘం కుల పెద్దలు అందరు కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని మరియు గ్రేటర్ గ్రేటర్ హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాల నుండి వివిధ మండలాల నుండి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో మా పద్మశాలి సమాజం మా నేత సమాజం మా చేనేత సమాజం అందరూ పాల్గొని భోజన తాంబూలాలు స్వీకరించి మీ అందరి యొక్క ఆశీర్వాదాలు కత్తుల సుదర్శన్ గారికి ఇవ్వాలని మరియు గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొట్టమొదటి అలైబలై కార్యక్రమానికి మీ అందరి సహాయ సహకారాలు అందించి ఈ యొక్క కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే పద్మశాలీల ఐక్యతను చాటాలని కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరపాలని కోరుకుంటూ గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం తరపున సంఘం అధ్యక్షుడిని మరియు నా చేనేత సమాజం కోసం నిర్విరామంగా కృషి చేస్తూ 50 వసంతాల పూర్తి చేసుకున్న పర్వదినం సందర్భంగా పద్మశాలీల అలైబలై కార్యక్రమాన్ని మొట్టమొదటిసారి నిర్వహిస్తున్నందుకు మీ అందరు పాల్గొని మీ అందరి ఆశీర్వాదాలు మీ అందరి దీవెనలు మా పద్మశాలి గ్రేటర్ హైదరాబాద్ సంఘానికి మరియు నేను అనగా కత్తుల సుదర్శన్ గారిని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని నాకు కూడా మీరందరూ మద్దతు పలుకుతూ మీ అందరి ఆశీర్వాదాలు కత్తుల సుదర్శన్ గారికి ఉంటావని కోరుకుంటూ గ్రేట్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ మరియు ఈ కార్యక్రమం, 6,12,2026, ఆదివారం రోజున గోల్కొండ చౌరస్తాలో ఉన్నటువంటి రాణా ప్రతాప్ సింగ్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నాము ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరపాలని మరియు మధ్యాహ్నము భోజనం ఉంటుంది సుమారు , 2000, మంది నా పద్మశాలి కుల బాంధవులు నా చేనేత కుల బాంధవులు అందరు పాల్గొని విజయవంతంగా జరిపించాలని కోరుకుంటూ మరొక్కసారి గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ మీ అందరి వాడు

బట్కేశ్వర్ దత్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్



బట్కేశ్వర్ దక్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం భారతీయ విప్లవకారుడు ఘట్కేశ్వర్ దత్ 19 00 ప్రాంతంలో భారత స్వాతంత్ర సమరయోధుడు అతను భగత్ సింగ్ తో పాటు సెంట్రల్ లెజిస్లేట్లు అసెంబ్లీలో 8 ఏప్రిల్ 1929 రోజున బాంబు దాడి చేసిన వ్యక్తిగా చూపరిచితుడు ఆ తరువాత అతను అరెస్టు అయ్యాడు జీవిత ఖైదును అనుభవించినాడు అతని జైల్లో రాజకీయ ఖైదీల సౌకర్యాలు హక్కుల విషయంలో చారిత్రాత్మకమైన సత్యాగ్రహాన్ని నిర్వహించినాడు అతను హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేన్ కు సభ్యుడుగా ఉన్నాడు జననము 18 నవంబర్ 1910 రోజున ఖాన్పూర్ భారత దేశంలో జన్మించినాడు మరణము 20 జూలై 1965 రోజున వయస్సు 54 సంవత్సరములు మరణ స్థలము న్యూఢిల్లీ భారతదేశం సమస్త హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికల్ అసోసియేషన్ నవ జవాన్ భారత్ సభ స్వాతంత్ర సమరయోధుడు జీవిత విశేషాలు ఘట్కేసర్ దత్ బి కే దత్ బట్టు మోహన్ అని కూడా పిలుస్తారు అతను గోస్ట్ బిహారి దత్ కుమారుడు నవంబర్ 18న భార్డ్వాన్ జిల్లాలోని ఒరియా గ్రామంలో పోలీస్ స్టేషన్ కండగో సమీప బస్టాండ్ హతిలో జన్మించినాడు బెంగాల్లోని బుర్ద్వాన్ జిల్లాలోని ఖండా మౌస్ లో కూడా నివసించినాడు అతను కాన్పూర్ లోని ఉన్నత పాఠశాల పిపిఎన్ నుండి పట్టభద్రుడు అయ్యాడు అతను చంద్రశేఖర్ ఆజాద్ భగత్ సింగ్ వంటి స్వాతంత్ర సమరయోధులకు సన్నిహితుడు అతను 1924లో కాన్పూర్ లో భగత్ సింగ్ ని కలిసినడు భగత్ సింగ్ కాన్పూర్ లోని హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ లో పనిచేస్తున్నప్పుడు ఘట్కేశ్వర దత్ బాంబు తయారీ గురించి తెలుసుకున్నాడు 1929 లో అసెంబ్లీపై బాంబు పేలుడు ఉదయం భారతదేశంలో భగత్ సింగ్ వంటి విప్లవకారుల పెరుగుదలను అణచివేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం డిఫెన్స్ ఆఫ్ ఇండియా చట్టం 1915 అమలు చేయాలని నిర్ణయించింది ఈ చట్టం పోలీసులకు స్వేచ్ఛనిచ్చింది ఫ్రెంచ్ ప్రజా ప్రతినిధులు చాంబర్ పై బాంబు దాడి చేసిన ఫ్రెండ్స్ అరాచక వాది ప్రభావంతో భగత్ సింగ్ సెంట్రల్ లెజిస్లేటు అసెంబ్లీ లోపల బాంబు పేల్చే తన ప్రణాళికను హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ కి ప్రతిపాదించగా దానికి అది అంగీకరించింది ప్రారంభంలో ఘట్కేశ్వర్ దత్ సుక్కు దేవ్ అల్లా ద్వారా బాంబును అమర్చాలని నిర్ణయించినారు భగత్ సింగ్ యూఎస్ ఎస్ ఆర్ కు వెళ్లారు అయితే తర్వాత పథకం మారింది బాంబు పెట్టేపల్లి బతికి అప్పగించాడు 8 ఏప్రిల్ 1929 రోజున విజిటర్స్ గ్యాలరీ నుండి పరిగెత్తుకుంటూ అసెంబ్లీ లోపల రెండు బాంబులు విసిరాడు బాంబు నుండి వచ్చిన పొగ హాల్ మొత్తాన్ని నింపింది వారు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు హిందీ ఉర్దూలో విప్లవం లాంగ్ లైవ్ కరపత్రాలు ఋషి గారు వాణిజ్య వివాదాలు వ్యతిరేకించడానికి లాల లజపతిరాయ్ మరణం పై బ్రిటిష్ వారిపై నిరసన కరపత్రా లలో పేరుకొని ఉంది ఆ సమయంలో పబ్లిక్ సేఫ్టీ బిల్లు సెంట్రల్ అసెంబ్లీలో సమర్పించబడుతోంది ఆ పేలుడులో కొంతమందికి గాయాలు అయ్యాయి మరణాలు లేవు ఈ చర్య కావాలని ఉద్దేశపూర్వకంగానే చేశామని సింగ్ పేర్కొన్నారు సింగ్ దత్తులను పథకం ప్రకారం అరెస్టు చేశారు ఈ సంఘటనను ఇలా నివేదించింది భారతదేశానికి చెందిన పటేల్ ప్రజా భద్రత బిల్లు పై తన తీర్పులు ఇవ్వడానికి లేచినప్పుడు జార్జ్ షెటర్స్ సీటు సమీపంలో ఉన్న గ్యాలరీ నుండి రెండు బాంబులు విసిరారు తీవ్ర భయాందోళనతో సభ మొత్తం చెదిరిపోయింది చార్జ్ షూటర్ బి దలాల్ గాయపడ్డారు మరికొందరు సభ్యులు స్వల్ప గాయాలతో ఉన్నారు భగత్ సింగ్ దత్తులను బ్రిటిష్ వారు అరెస్ట్ చేశారు అది నిమిషాల తరువాత అసెంబ్లీ తిరిగి సమావేశమైంది చాంబర్ పొగతో నిండిపోయింది పటేల్ సభను వచ్చే గురువారం వరకు వాయిదా వేశారు బాలరాజ్ హోని సంతకం చేసిన ఎర్రకర పత్రం హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికం ఆర్మీ చీఫ్ మండుతున్న మంటలలో వేశాడు పోలీసులు కౌన్సిల్ హాల్ కు తాళం వేసి సందర్శకుల కదలికలను అడ్డుకున్నారు బాంబు పడినప్పుడు జిఎస్ సైమన్ రాష్ట్రపతి గాలరీలో ఉన్నాడు గాయపడిన వారిలో వచ్చి షష్టర్ బి దలాల్ రాఘవేంద్రరావు శంకర్రావు ఉన్నారు బెంగాల్ నుండి ఘట్కేశ్వర దత్ పంజాబ్ నుండి భగత్ సింగ్ అరెస్ట్ అయ్యారు విచారణ అతని సహచరులు భగత్ సింగ్ ధాపర్ తో పాటు ఘట్కేశ్వర్ దత్ పై సెంట్రల్ అసెంబ్లీ బాంబు కేసులో విచారణ జరిగింది 1929లో ఢిల్లీ సెషన్స్ న్యాయస్థానం భారత శిక్షణ శృతి సెక్షన్ 307 పేలుడు పదార్థాల సెక్షన్ , 4 చట్టం కింద జీవిత ఖైదు విధించింది అతను సెల్యులార్ జైలు అండమాన్ నికోబార్ దీవులకు బహిష్కరించబడ్డాడు చివరి రోజులు ఘట్కేశ్వర్ దత్ జైలు నుండి విడుదలైన తర్వాత క్షయ వ్యాధి బారిన పడ్డాడు అతను మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు మళ్లీ నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించినాడు అతను మూతిహరి జైలులో ఉన్నాడు బీహార్ లోని చంపారం జిల్లాలో ఉంది భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత అతను 1947 నవంబర్లో అంజలిని వివాహం చేసుకున్నాడు స్వతంత్ర భారతదేశం అతనికి ఎలాంటి గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరం అతను రాజకీయ జీవితానికి దూరంగా తన మరిచిపోయిన రాజకీయ నాయకుడిగా తన మిగిలిన జీవితాన్ని గడపడని ఘట్కేశ్వర్ధర్ తన సహచరులందరినీ మరిచిపోయినాడు సుదీర్ఘ అనారోగ్యంతో 20 జూలై 1965 రోజున న్యూఢిల్లీలోని ఏఎమ్స్ లో మరణించినాడు పంజాబ్లోని ఫిరోజ్పూర్ సమీపంలోని హుస్సేనీ వాలాలో అతని అంత్యక్రియలు జరిగినాయి అక్కడ అతని సహచరుడు భగత్ సింగ్ రాజ్గురు సుకుదేవ్ మృతదేహాలను కూడా చాలా సంవత్సరాల క్రితం దహనం చేసినారు అతను చివరలో తన ఏకైక కుమార్ నివసిస్తున్న భారతి బాగచి దగ్గర నివసించినాడు అక్కడ అతని ఇల్లు జక్కన్పూర్ ప్రాంతంలో ఉంది ఈ రోజు బటకేశ్వర్ధర్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కరుణాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

బైంసా పట్టణంలో నూతన చేయూత పెన్షన్ పథకాల మంజూరి ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమం



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది : 18-11-2026 బైంసా మండల పట్టణ ప్రతినిధి బాలు. కార్యక్రమంలో ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ గారు మరియు మునిసిపల్ చైర్మన్ తుమ్ముల దత్తాత్రే గారు వైస్ చైర్మన్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు

50 సంవత్సరం పుట్టినరోజు జరుపుకుంటున్న



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. నిర్మల్ జిల్లా నర్సాపూర్ జీ భామిని గ్రామం బి. బి ఆర్ ఎస్ విలేజ్ ప్రెసిడెంట్. లొసెర్వర్ దేవదాస్.తన తోటి స్నేహితులు ప్రజలు ఈ సందర్భంలో శుభాకాంక్షలు తెలుపుతున్నారు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నూతనంగా మరో 6, 685 మందికి పింఛన్లు మంజూరు

-- ఘనంగా పంపిణీ కార్యక్రమం.



మహా న్ న్యూస్ నవంబర్ 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కె.వి.ఆర్ గార్డెన్స్ కొంపల్లి నందు అర్హులైన నిరుపేదలకు నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు వృద్ధులు దివ్యాంగులు ఇతర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మరో 6, 685 మందికి పింఛన్లు మంజూరు చేసింది అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా కొంపల్లి లోని కెవిఆర్ గార్డెన్లో నిర్వహించిన కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వము పెద్దపీట వేస్తుందని నూతన పింఛన్లు మంజూరుతో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు నియోజకవర్గం పరిధిలోని చింతల్ కు 1,657., దుండిగల్ కు 793, గాజుల రామారం కు1, 214. కొంపల్లికి1, 465, నిజాంపేట మున్సిపల్ పరిధిలో 520, కుత్బుల్లాపూర్ కు1, 036, మందికి నూతనంగా పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు డిసెంబర్ నెల నుండి 6685 మంది లబ్ధిదారుల ఖాతాలకు పెన్షన్ అందిస్తుంది ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్, డిసిసి అధ్యక్షులు వజ్రష్ యాదవ్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు డిసిసి కమిటీ సభ్యులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు మైనార్టీ ఎస్సీ ఎస్టీ ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

వివో చిదంబరం పిళ్ళై గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం

వివో చిదంబరం పిళ్ళై గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వివో చిదంబరం పూర్తి పేరు వల్లియప్పన్ కూలగా నాథన్ చిదంబరం పెళ్లై జననము 5 సెప్టెంబర్ 1872 రోజున మరణము 18 నవంబర్ 1936 రోజున ఇలా మొదటి అక్షరాలతో ఆయన ప్రసిద్ధి కప్పలొట్టి తమిళ్ హెల్ప్ మాన్ అని కూడా పిలుస్తారు అతను భారత స్వాతంత్ర సమరయోధుడు భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు కూడా బ్రిటిష్ ఇండియా స్క్రం నావిగేషన్ కంపెనీ బి ఐ ఎస్ ఎన్ సి కి గుత్తాధిపత్యానికి వ్యతిరేకిస్తూ దానికి పోటీగా 1906లో స్వదేశీ స్క్రం నావిగేషన్ కంపెనీ ఎస్ ఎస్ ఎన్ సి వ్యవస్థాపకుడు దీంతో డ్యూటీ కోరిన్ కోలంబో మధ్య మొట్టమొదటి స్వదేశీ భారతీయ షిప్పింగ్ సర్వీస్ మొదలైంది భారతదేశంలోని 13 ప్రధాన నౌకాశ్రమాలలో ఒకటైన క్యూటీకోరియన్ పోర్టు ట్రస్టుకు అతని పేరు పెట్టబడింది బ్రిటిష్ వలస పాలనలో దేశద్రోహం ఆరోపణలు ఎదుర్కొని జీవిత ఖైదు అనుభవించినాడు అతని బారిష్టర్ లైసెన్స్ కూడా రద్దు చేయబడింది జననము 5 సెప్టెంబర్ 1872 రోజున పుట్టి పిడారం తిన్నేవెల్లి జిల్లా మద్రాసు ప్రెసిడటన్సి బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం తూతుకూడి జిల్లా తమిళనాడు రాష్ట్రం భారతదేశం మరణము 18 నవంబర్ 1936 రోజున వయస్సు 64 సంవత్సరములు మరణ స్థలము తూతుకూడి బ్రిటిష్ ఇండియా భారత దేశము ఇతర పేర్లు కప్పల్ ఉట్టిగా తమిళ్ జూన్ శక్తి జూతా సింబల్ చెక్కిల్లుట్ట చిమ్మల్ ఉద్యమం స్వాతంత్ర ఉద్యమం జీవిత సహచరి మీనాక్షి సంతానము నలుగురు కుమారులు నలుగురు కుమార్తెలు విద్యావృత్తి వల్లియప్పన్ ఉలగనాథన్ చిదంబరం పిళ్ళై, 5 సెప్టెంబర్ 1872 రోజున తిరునల్ వలి జిల్లా పొట్టి పిడారంలోని వెళ్లాలా కుటుంబంలో ఉలగనాథన్ పెళ్లయి పరమయి అమ్మాల్ దంపతులకు జన్మించినాడు అతను ఆరేళ్లు వయసులో గురువు వీర పెరుమాళ్ అన్నవి వద్ద తమిళం నేర్చుకున్నాడు అమ్మమ్మ తాతయ్యల వద్ద పరమశివుడు రామాయణం కథలు తరచు వింటుండేవారు అలాగే అల్లి కులం సుబ్రహ్మణ్యం చెప్పిన మహాభారతం కథలు విన్నాడు అతను చిన్నతనంలో గోళీలు కబ్బడి గుర్రపు స్వారీ గీత ఆర్చరిజిలింగ్ చదరంగం తదితర ఆటలు ఆడేవాడు సాయంత్రాలలో కృష్ణన్ అనే తాలూకా అధికారి వద్ద ఇంగ్లీష్ నేర్చుకున్నాడు కృష్ణన్ బదిలీ అయినప్పుడు గ్రామస్తుల సహాయంతో తన తండ్రి ఒక పాఠశాలను నిర్మించినాడు పురానికి చెందిన ఆరా మల్వార్ధనాథ పిళ్ళై ని ఇంగ్లీష్ టీచర్ గా నియమించినాడు ఈ పాఠశాలను కొద్దిగా ముత్తూరులో ఒక పూజారి నిర్వహించేవాడు పదునాల్ వయసులో తన చదువును కొనసాగించడానికి తూతుకూడికి వెళ్ళినాడు అతను సి ఈ ఓ ఏ కాళ్లు వెల్ ఉన్నత పాఠశాలలో తూతుకూడిలో హిందూ కళాశాల తిరునల్వేలి లో చదువుకున్నాడు అతను కొంతకాలం తాలూకా ఆఫీసు గుమస్తాగా పనిచేసినడు అతని తండ్రిలా చదివేందుకు తిరుచిరాపల్లికి పంపినాడు అతను 1894లో తన నాయకత్వం ఉత్తీర్ణత సాధించినాడు 1895లో నాయకుడిగా మారడానికి పొట్ట పిడారంకు తిరిగి వచ్చాడు చెన్నైలోని వివేకానంద ఆశ్రమంలో స్వామి రామకృష్ణ ఆనందను కలిసినాడు ఆ సాధువు దేశం కోసం ఏదైనా చేయమని సలహా ఇచ్చినాడు అక్కడ తమిళ కవి భారతీయార్ మీ కలిసినాడు ఇద్దరు మంచి స్నేహితులు అయ్యారు ఈరోజు ఓపి చిదంబరం పెళ్లై గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ



ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరగని యువకుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

నా పెద్ద కూతురు నా పెద్ద అల్లుడు ఈరోజు 22 వసంతాల వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా అభినందనలు తెలుపుతూ నిన్ను కన్న తండ్రి కర్నాటి మనోహర్



ఈరోజు 22 వసంతాల వార్షికోత్సవం జరుపుకుంటున్న నా పెద్ద అల్లుడు క్యాస నవీన్ కుమార్ ధర్మపత్ని క్యా స అనూష గారి 22 వసంతాలు పూర్తిచేసుకుని 23 వసంతాలలో అడుగు పెడుతున్న సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ నిన్ను కన్న తండ్రి నీ కాళ్లు కడిగి కన్యాదానం చేసిన కర్నాటి మనోహర్ మహేశ్వరం నేటికి సరిగ్గా 22 సంవత్సరముల క్రితం అప్పటి పరిస్థితులు చాలా దుర్భరమైన పరిస్థితులలో నా పెద్ద కూతురు పెళ్లిని ఘనంగా నిర్వహించి మన మహేశ్వరంలోని గడికోటలో ఉన్నటువంటి హైస్కూల్లో అంగరంగ వైభవంగా జరిపించిన నేను అనగా కర్నాటి మనోహర్ మరియు ఆ సమయంలో 2004లో అప్పటి మన ప్రాంతవాసి మన మండల వాసి మన బీసీ బిడ్డ మన గీత బిడ్డ మన గౌడ బిడ్డ నా గురువుగారు అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మాత్యులుగా విధులు నిర్వహిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంబర్ టు స్థాయి ముఖ్యమంత్రిగా పేరుగాంచిన మా బీసీ బిడ్డ తూళ్ళ దేవేందర్ గౌడ్ గారు నా కూతురు వివాహానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వారి యొక్క సువర్ణ హస్తములచే నా కూతురును నా అల్లుడుని దీవించి వెళ్లిన జ్ఞాపకాలను ఇప్పటికి కూడా నేను మరువలేక పోతున్నాను ఇప్పటికే కాదు ఎప్పటికైనా నా కొన ఊపిరి పోయేంతవరకు కూడా నేను నా అన్నను దేవేందర్ గౌడ్ గారిని మరిచే ప్రసక్తి లేదు మరిచే ముచ్చటయే లేదు ఎందుకనగా 2004లో అన్నగారు నా కూతురు వివాహానికి హాజరైన సందర్భంగా మహేశ్వరం మండలంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు యావత్తు రంగారెడ్డి జిల్లా నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు రావడం జరిగింది అప్పటి రోజులు అప్పటి జ్ఞాపకాలు అప్పటి బంగారు రోజులు అప్పటి స్నేహితులు అప్పటి చుట్టాలు అప్పటి బంధువులు వారందరూ కూడా నా కూతురు వివాహంలో పాల్గొని ఘనంగా నిర్వహించినందుకు అభినందనలతో మీ అభిమాన నాయకుడు బీసీల సేవకుడు మీ అందరికీ సుపరిచితుడు దేవేందర్ గౌడ్ గారి వీర అభిమానిని మరియు స్వర్గీయ నా అన్నగారు నందమూరి తారక రామారావు గారికి వీరాభిమానిగా ఆత్మహత్య దళముగా అన్నగారు తెలుగుదేశం పార్టీని స్థాపించిన 1982లో మహేశ్వరం మండలం నుండి క్రియాశీల సభ్యత్వం పొంది మాండలిక వ్యవస్థలో మహేశ్వరం మండలాన్ని 1983లో మండలం గా ప్రకటించిన తొలినాళ్లలో మహేశ్వరం మండలానికి తెలుగు యువత అధ్యక్షునిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న నా మండల టిడిపి నాయకులకు మరియు సర్పంచులకు ఎంపీటీసీలకు ఎంపీపీలకు జెడ్ పి టి సి లకు మరొక్కసారి జ్ఞాపకం చేసుకుంటూ పాత రోజులు పాత స్నేహితులు పాత పరిచయాలు ఇక మళ్లీ ఈ జన్మలో చూడలేము చూడజాలము నేటి సమాజంలో వారి అవసరానికి వారి అవసరం ఎట్లా ఉంటే అట్లా వాడుకొని ఒక వాషింగ్ పౌడర్ నిర్మలాగా నన్ను వాడుకుని నన్ను చాలా ఇబ్బంది పెడుతున్న నేటి సమాజానికి చాలా బాధతో నా ఆవేదనను నా ప్రాణ స్నేహితులకు నాకు 24/7 అందుబాటులో ఉంటున్న స్నేహితులందరికీ నేను విన్నవించుకుంటున్నాను మరియు ఈరోజు నా పెద్ద కూతురు నా పెద్ద అల్లుడి 22 వసంతాల పెళ్లిరోజు సందర్భంగా నా కూతురుకు నా అల్లునికి పాదాభివందనాలు తెలుపుతూ మీరు మరిన్ని పెళ్లి రోజులు జరుపుకొని నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ నిన్ను కన్న తండ్రిగా మీ ఇద్దరికీ కన్నీటి ధారాలతో కాళ్లు కడిగి కన్యాదానం చేసి ఆ రోజులలో చాలా కష్టపడి నీ పెళ్లి చేయడం జరిగింది 2004లో నీ పెండ్లికి సుమారు 2000 మంది రావడం జరిగింది అది అంతా కూడా మీ నాయనా కర్నాటి మనోహర్ గారి ఆశీర్వాదం మీ నాయనా గారి పట్టుదల మీ నాయన గారి కృషి వలన ఆ రోజులలో చాలా వైభవంగా నీ పెళ్లి చేశానని చెప్పడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను ఈరోజు మీ పెళ్లి రోజు సందర్భంగా మా కర్ణాటక కుటుంబ సభ్యులు నుండి మీకు ఆశీర్వాదాలు లభించడం జరుగుతుంది , మీ తల్లి స్వర్గీయ కర్నాటి కళావతి , మరియు మీ నాన్నమ్మ స్వర్గీయ కర్నాటి సుక్కమ్మ మరియు మీ తాతగారు స్వర్గీయ కర్నాటి చంద్రయ్య నా నాయన గారి పేరు నీకు పెట్టినందుకు చంద్రకళ అని నా అమ్మ పిలుస్తా ఉండేది మరియు మా పెద్దక్క స్వర్గీయ రచ్చ జయప్రద గారు కూడా నిన్ను చంద్రకళ అని సంబోధిస్తుండే వీరందరి ఆశీర్వాదాలు ఈ రోజు నీకు ఉండాలని క్యా సా కుటుంబం కర్నాటి కుటుంబం నిత్య కళ్యాణం పచ్చ తోరణం వలె దీపావళి కాంతుల వలె వెలుగాలని కోరుకుంటూ నిన్ను కన్న నీ తండ్రి కర్నాటి మనోహర్, నా సహచరి కర్నాటి మీనాక్షి, మీ ఏకైక తమ్ముడు కర్నాటి చంద్రకాంత్, చంద్రకాంత్ గారి ధర్మపత్ని చైతన్య, చంద్రకాంత్ కూతురు మీ అమ్మ పేరుతో వెలుగుతున్న కర్నాటి కలస్వి, మరియు మీ రెండవ సోదరి భారత వందన, మరియు నీ మూడవ సోదరి కటికల సాధన, మీ నాల్గవ సోదరి పాలాది అశ్విని వీరందరూ కూడా మీ పెళ్లి రోజు సందర్భంగా నా కర్నాటి కుటుంబం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి కుటుంబానికి పెద్దదిక్కుగా నా నలుగురు కూతుళ్లకు నా నలుగురు అల్లుళ్లకు పెద్దదిక్కుగా మీ నాయన కర్నాటి మనోహర్ మహేశ్వరం

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ:18-11-2026. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు బైక్ రెండు బలంగా ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పట్టణంలోని గోకుల్ నగర్ ప్రాంతానికి చెందిన నాగేష్ అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు అదుపుతప్పి ఢీకొట్ట డంతోనే ఈ ప్రాణనష్టం జరిగిందని అక్కడున్న స్థానికులు తెలిపారు.

రూ.5 లక్షల ఇందిరమ్మ జీవిత భీమాకు దరఖాస్తుల ఆహ్వానం ఎం.పీ.డీ.వో కుబీర్...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి.).తేదీ: 18-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుందని కుబీర్ ఎం.పీ.డీ.వో భూమారావు ఎం.పీ.ఓ భీమేష్ తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని రూ. లక్షల జీవిత బీమా ప్రయోజనం పొందవచ్చని పేర్కొన్నారు.రేషన్ కార్డు ఉంటే దానితో,లేక పోతే ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు . దరఖాస్తులో నామినీ వివరాలను తప్పని సరిగా నమోదు చేయాలని సూచించారు.

మేనిఫెస్టోకు మూడేళ్లు.. కాంగ్రెస్ నయవంచనకు మూడేళ్లు!

గొప్పగా చెప్పుకున్న అభయహస్తం.. హామీలను అమలు చేయని మొండి హస్తంగా మారింది అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విమర్శించారు ...



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్

మేనిఫెస్టో మాకు భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమానమని, దానిని తూచా తప్పకుండా అమలు చేస్తామని మూడేళ్ల మల్లికార్జున ఖర్గే గారి సమక్షంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మూడేళ్లు గడిచినా ఆ హామీలకు దిక్కులేదు. అమలు ఊసే లేదు. అభయ హస్తం.. శూన్య హస్తం అయ్యింది. ఓట్లు వేసిన ప్రజలనే కాదు.. ఓట్లు వేసి దేవుళ్లను, పవిత్ర గ్రంథాలను సైతం మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది. గాంధీ భవన్ సాక్షిగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేదు? ఖర్గే గారు, రేవంత్ రెడ్డి గారు, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు గారు, భట్టి విక్రమార్క గారు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. తొలి క్యాబినెట్‌లోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామన్న హామీ నీటిమూటగానే మిగిలింది. ఇప్పటివరకు 38 క్యాబినెట్ సమావేశాలు జరిగినా.. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదు? మేనిఫెస్టో పేరుతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి, హామీల అమలును గాలికొదిలేసారు. ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క హామీకి తూట్లు పొడిచారు. గాంధీ పేరు చెప్పుకుని రాజకీయాలు చేసే కాంగ్రెస్.. గాంధీభవన్ సాక్షిగా ఇచ్చిన హామీలు కూడా అమలు చేయలేక పోవడం సిగ్గుచేటు.కాంగ్రెస్ మోసపూరిత వైఖరి చూస్తే గాంధీ ఆత్మ కూడా క్షోభిస్తుంది. ప్రజల ఆశలను ఓట్లుగా మార్చుకున్నారు. అధికారాన్ని అందుకున్నాక ఆ ఆశలను ఆవిరి చేశారు. హామీలు అమలు చేయకుండా మూడేళ్లుగా ప్రజలను మభ్యపెట్టడమే కాంగ్రెస్ సాధించిన ఘనత. కాంగ్రెస్ మాయమాటలను, నయవంచనను తెలంగాణ ప్రజలు ఇప్పటికే గుర్తించారు. ఇక మిగిలింది తగిన గుణపాఠం చెప్పడమే! కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీకి, చేసిన ప్రతి మోసానికి కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోక తప్పదు!పాటిల్ స్వయంగా కొన్ని పాఠశాలలకు హాజరుకాలేకపోయిన విద్యార్థులకు పుస్తకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. చించాల గ్రామంలో ఆయన తరఫున ట్రస్ట్ ప్రతినిధి, మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్ పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటునందిస్తూ ప్రజా ట్రస్ట్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చల్ సర్పంచ్ ఆత్మస్వరూప్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కూలీ పని చేస్తూ పిల్లల సంరక్షణ... అయినా కానీ అందని పెన్షన్.



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ: 18. 11. 2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని పల్సి గ్రామానికి చెందిన శోభా బాయి తన భర్త చనిపోవడంతో కష్టపడుతూ ఇద్దరు పిల్లలను సాకుతున్నారు. భర్త కొన్న నాలుగు చక్రాల బండిని ఇతరులు తుక్కు కింద అమ్మేసినా ఇప్పటికీ వాహనం ఉన్నట్లు చూపిస్తూ అధికారులు నా యొక్క వితంతు పెన్షన్ను నిలిపివేశారు. ఆసరా పెన్షన్ అందక అల్లాడుతున్నానని, కావున నాకు న్యాయం చేసి పెన్షన్ ఇప్పించాలని ఆమె ఎంపీడీవోతో అభ్యర్థించారు

గంజాయి రవాణాపై నిరంతరం నిఘా...

నిర్మల్ ఎస్పీ..



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి). తేదీ:18 .11 .2026. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా నిర్మల్ పోలీస్ యంత్రాంగం పనిచేయాలని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశించారు. మంగళవారం జరిగిన నెలవారి నేర సమీక్షలో ఆమె మాట్లాడారు. గంజాయి, మత్తు పదార్థాల పై నిఘా పెట్టాలని, ఆస్తి నేరాల కట్టడికి రాత్రి గస్తీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కనిపిస్తూ, 1930 నెంబర్ కు లేదా సైబర్ క్రైమ్. జీఓవి.. ఇన్ లో ఫిర్యాదు చేసేలా ప్రచారం చేయాలని సూచించారు.

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

నూతన సంవత్సర డైరీల ముద్రణపై చర్చ -- కలెక్టర్ సానుకూల స్పందనలి



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్ :18 సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్, గారిని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ, జిల్లా కార్యదర్శి వేల్పూరి రవి ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉద్యోగుల కోసం నూతన సంవత్సర డైరీల ముద్రణకు సంబంధించి జిల్లా కలెక్టర్‌తో నాయకులు చర్చించారు. ఈ విషయంపై కలెక్టర్ ప్రతీక్ జైన్ సానుకూలంగా స్పందించారని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి కాసిని శ్రీకాంత్, అసోసియేట్ అధ్యక్షులు జి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, కృష్ణ, నాగేశ్వర్ రావు, సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షులు ఘౌస్ హస్మీ, టౌన్ అధ్యక్షులు యాదవ్ రెడ్డి, పటాన్‌చెరు మండల అధ్యక్షులు ప్రమోద్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు షరీఫ్, సురేఖ, నాగమణి, లత, లావణ్య, రాజు, రషీద్, రామప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు నాయకులు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగుల సంక్షేమం, సంఘ అభివృద్ధికి యూనియన్ తరఫున కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

మహాన్ న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్
నవంబర్ :18 తెలంగాణ నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం విధివిధానాలు, అమలు, లబ్ధిదారుల నమోదు ప్రక్రియ, ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో ప్రత్యేక సహాయక కేంద్రాలు, నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తు పత్రాలు, నమూనా పత్రాలు, ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులందరికీ పథకంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సబ్ కలెక్టర్ ఉమాహారతి, అదనపు కలెక్టర్ పాండు, జడ్పీసీఈఓ జానకిరెడ్డి, అదనపు డీఆర్డీఓ సూర్యారావు, జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి, ఈడీఎం ఉదయ్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో పథకం అమలుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 18 నుంచి 59 ఏళ్ల వయసున్న వారికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో విడతల వారీగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి అర్హుల నుంచి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలను సేకరించాలని సూచించారు. బీమా పొందేవారు నామినీ వివరాలను స్పష్టంగా తెలియజేయాలని, దరఖాస్తు పత్రంలో తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల వద్ద పథకం వివరాలతో కూడిన ప్రచార ఫ్లెక్సీలు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వివరాల నమోదుకు కంప్యూటర్లు, అవసరమైన సాంకేతిక పరికరాలు, సిబ్బందితో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. శిబిరాలను ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల నమోదుకు అవసరమైన సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలకు దరఖాస్తులు నింపడంలో సహకారం అందించాలన్నారు. అర్హుల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా



పారదర్శకంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ప్రక్రియలో జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అధికారులు, ఎంపీడీఓలు సమన్వయంతో వ్యవహరించి ప్రతి గ్రామంలో ముందస్తుగా ప్రజలకు పథకంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైన సిబ్బంది, సాంకేతిక సదుపాయాలు, ఇతర సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధుల సహకారంతో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకంలో నమోదు చేసుకునేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

లంచం సొమ్ము.. వైన్స్, షేర్ మార్కెట్‌లో..!

మొయినాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిణి వాణి అక్రమాస్తులు రూ.50 కోట్లు ఆమె ఇల్లు సహా 8 చోట్ల ఏసీబీ సోదాలు రెండు ప్లాట్లు, ఒక ఫ్లాట్, జీ+2 భవనం, వ్యవసాయ భూముల గుర్తింపు అధికారాన్ని అడ్డు పెట్టుకుని అక్రమంగా సంపాదించిన సొమ్మును వైన్స్‌లో పెట్టుబడులుగా పెట్టారు. షేర్ మార్కెట్లో పెట్టారు. ఆస్తులు, బంగారం కొన్నారు. ఇదీ మొయినాబాద్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణి తీరు. ఇటీవల లంచం కేసులో ఏసీబీకి పట్టుబడ్డ వాణిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆమెకు రూ.6.76 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ ప్రాథమికంగా గుర్తించింది. అయితే ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఈ ఆస్తుల విలువ సుమారు రూ.50 కోట్ల వరకు ఉండొచ్చని భావిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఏసీబీ అధికారులు సోమవారం వాణి నివాసంతోపాటు కార్యాలయం, బంధువులు, సన్నిహితులు, బినామీలకు చెందిన మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో స్థిర, చరాస్తులకు సంబంధించిన కీలక పత్రాలు, నగదు, బంగారు ఆభరణాలు, బ్యాంకు నిల్వలు, పెట్టుబడులను గుర్తించారు. ఏసీబీ గుర్తించిన స్థిరాస్తుల్లో మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో 283.11 చదరపు గజాల ప్లాట్, జనగామ జిల్లా పాలకుర్తిలో 424 చదరపు గజాల ప్లాట్ ఉన్నాయి. వీటి విలువ రూ.87.67 లక్షలుగా అంచనా వేశారు. రంగారెడ్డి జిల్లా అత్తాపూర్‌లో రూ.63 లక్షల విలువైన ఒక నివాస ఫ్లాట్, అదే ప్రాంతంలో సుమారు రూ.2.45 కోట్ల విలువైన జీం2 అంతస్తుల భవనాన్ని గుర్తించారు. మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలంలో ఎకరం 10 గుంటల వ్యవసాయ భూమి ఉండగా, దీని విలువ రూ.29.70 లక్షలుగా లెక్కగట్టారు. వాణి చరాస్తుల విషయానికి వస్తే.. రూ.5.47 లక్షల నగదు, మహబూబ్‌నగర్‌లోని తుల్జాభవానీ వైన్స్‌లో రూ.50 లక్షల పెట్టుబడి, షేర్లలో రూ.1.30 కోట్ల పెట్టుబడులను ఏసీబీ అధికారులు గుర్తించారు. బ్యాంకు ఖాతాల్లో రూ.7.97 లక్షలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు 175.1 గ్రాముల బంగారు ఆభరణాలు, మహీంద్రా ఎక్స్‌యూవీ 700, హ్యుందాయ్ క్రెటా కార్లతో పాటు రెండు ద్విచక్ర వాహనాలు కలిపి రూ.50 లక్షల



విలువైన వాహనాలు ఉన్నట్లు గుర్తించారు. ఇంట్లోని వస్తువుల విలువ మరో రూ.5.10 లక్షలుగా లెక్కించారు. ఇప్పటికే లంచం కేసులో అరెస్టు.. గత సెప్టెంబరు 30న గుండు వాణి ఏసీబీకి చిక్కారు. మొయినాబాద్ పరిధిలో ఓ నిర్మాణానికి సంబంధించి రూ.75 వేల లంచం తీసుకున్న కేసులో గుండు వాణితో పాటు సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం



అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు, గత పదేళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని శక్తి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. బుధవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొత్తగా ఎంపికైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఏటా సుమారు రూ.80 వేల కోట్ల మేర వడ్డీలు చెల్లించాల్సి వస్తున్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా సుమారు 4 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 18,591 మందికి కొత్తగా పింఛన్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 3,350 మందిని కొత్త పింఛన్లకు ఎంపిక చేసినట్లు తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు వైద్యసాయం వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి



తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఇప్పటివరకు ఆర్టీసీకి సుమారు రూ.12 వేల కోట్లు చెల్లించినట్లు తెలిపారు. మేనిఫెస్టోలో లేకపోయినా పేదలకు నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులు ఆకలితో పాఠశాలలకు వచ్చే పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలగనుందని చెప్పారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోనూ ఈ పథకాన్ని ప్రారంభించామని, త్వరలో సంగారెడ్డి జిల్లాలోని మరిన్ని పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. ఈనెల 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించనున్నారని చెప్పారు. ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కల్పించే ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడం వల్ల నీటి లభ్యత తగ్గిందని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది జూన్ వరకు తాగునీరు, సాగునీటి అవసరాల కోసం నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అవసరానికి మించి విద్యుత్ వినియోగించవద్దని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి సాగు విస్తీర్ణాన్ని నియంత్రించుకోవాలని రైతులను కోరారు. కరోనా సమయంలో ప్రభుత్వానికి ప్రజలు సహకరించినట్లుగానే ప్రస్తుత పరిస్థితుల్లోనూ అందరూ బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, నీలం మధు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జాయింట్ కలెక్టర్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆకతాయిల ఆగడాలకు చెక్.. మోడిఫైడ్ సైలెన్సర్ల స్వాధీనం..

జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డి జిల్లా.



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్ :18 న్నసుమారు 200 మోడిఫైడ్ సైలెన్సర్లను రోడ్డు రోలర్ సహాయంతో ధ్వంసం.. న్నసైలెన్సర్లు మార్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు -- డీఎస్పీ సత్యయ్య గౌడ్. సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: ద్విచక్ర వాహనాలకు కంపెనీ అమర్చిన సైలెన్సర్లను తొలగించి, అధిక శబ్దాలు వచ్చే మోడిఫైడ్ సైలెన్సర్లను అమర్చుకుని రోడ్లపై తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మోడిఫైడ్ సైలెన్సర్లను వినియోగిస్తూ శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న సుమారు 200 ద్విచక్ర వాహనాలను గుర్తించి, మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. ఆయా వాహనాలకు అమర్చిన మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సుమారు 200 సైలెన్సర్లను ఈ రోజు రోడ్డు రోలర్ సహాయంతో ధ్వంసం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ సత్యయ్య గౌడ్ మాట్లాడుతూ.. వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని పెద్ద శబ్దాలతో రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించడం సహించేది లేదని స్పష్టం చేశారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే వారిపై నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలను గుర్తించి సైలెన్సర్లను తొలగించడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడం, రోడ్లపై క్రమశిక్షణను పెంపొందించడం పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, రూరల్ సీఐ నయీముద్దీన్, టౌన్ సీఐ రాము నాయుడు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక



మహాన్ న్యూస్, దుబ్బాక, నవంబర్ 18: మిరుదొడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. మండల కేంద్ర పరిధిలోని 14వ వార్డు మెంబర్ పిట్ల ప్రశాంత్‌తో పాటు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న కృషిని గుర్తించి కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలకు సముచిత గుర్తింపు కల్పిస్తామని పేర్కొన్నారు.

మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది లతీఫ్ భట్ హతం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక పోరులో భద్రతా బలగాలు కీలక విజయాన్ని సాధించాయి. లష్కరే తయ్యిబాకు చెందిన మోస్ట్ వాంటెడ్ కమాండర్ లతీఫ్ భట్‌ను భద్రతా దళాలు హతమార్చాయి. కశ్మీర్‌లో క్రియాశీలంగా ఉన్న చివరి స్థానిక లష్కరే తయ్యిబా ఉగ్రవాదిగా భావిస్తున్న అతడి కోసం భద్రతా సంస్థలు కొంతకాలంగా గాలిస్తున్నాయి. ఇటీవల కుల్గాం జిల్లాలో సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై జరిగిన కాల్పుల ఘటనలో అతడి ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలు అతడి ఆచూకీని గుర్తించి మట్టుబెట్టాయి.

మసీదులో తలదాచుకున్న ఉగ్రవాది

లతీఫ్ భట్ భద్రతా బలగాల నుంచి తప్పించుకునే క్రమంలో ఓ మసీదులోకి ప్రవేశించినట్లు పోలీసులు వెల్లడించారు. అతడిని బయటకు తీసుకొచ్చేందుకు అధికారులు తొలుత లొంగుబాటుకు అవకాశం కల్పించారు. వీడియో కాల్ ద్వారా సంప్రదించి ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోవాలని కోరారు. లొంగిపోతే ఎలాంటి హాని జరగకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే అధికారుల విజ్ఞప్తిని అతడు తిరస్కరించడంతో భద్రతా బలగాలు ఆపరేషన్ కొనసాగించాయి. చివరకు అతడిని హతమార్చాయి. ఈ ఘటనలో మసీదుకు ఎలాంటి నష్టం జరగలేదని పోలీసులు స్పష్టం చేశారు.

నవంబర్ 16న తప్పించుకుని.. చివరకు హతం

కుల్గాం జిల్లాలోని లారూ ప్రాంతంలో నవంబర్ 16న భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో లతీఫ్ భట్ బుల్లెట్ గాయాలతో తప్పించుకున్నట్లు సమాచారం. ఇదే ఆపరేషన్‌లో మరో ఉగ్రవాది ఉమర్ నాసిర్ దార్ హతమయ్యాడు. దీంతో లతీఫ్ కోసం భద్రతా బలగాలు గాలింపును మరింత ముమ్మరం చేశాయి. సైన్యం, సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. చివరకు అతడి కదలికలను గుర్తించి చుట్టుముట్టాయి.

అమిత్ షా ప్రశంసలు

ఈ ఆపరేషన్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్ పోలీసులు, భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్ బలగాలు అత్యున్నత సమన్వయంతో ఆపరేషన్ నిర్వహించాయని ప్రశంసించారు. దేశ భద్రత కోసం ధైర్యసాహసాలు ప్రదర్శించిన